## క్లుప్తంగా

### రాజ్యసభ అభ్యర్థి గొల్ల బాబూరావుకు సత్కారం


గొల్ల బాబూరావుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న గొల్ల కిరణ్ తదితరులు

**దెందులూరు:** వైఎస్సార్ సీపీ తరపున రాజ్యసభ అభ్యర్థిగా ఎంపికైన పాయకరావుపేట ఎమ్మెల్యే, కొవ్వలి వాసి గొల్ల బాబూరావును ఆదివారం ఆయన నివాసంలో మాల మహానాడు ఏలూరు జిల్లా అధ్యక్షుడు గొల్ల కిరణ్ సత్కరించారు. సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దళిత వర్గాలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించడం హర్షణీయమన్నారు. దళితుల మనోభావాలను, గ్రామీణ ప్రాంతాల ఔన్నత్యాన్ని ఢిల్లీలో ఇనుమడింప చేసేలా గొల్ల బాబూరావును రాజ్యసభకు ఎంపిక చేయడాన్ని దళిత నాయకులు ఎవరూ మరువలేమన్నారు. ఏలూరు జిల్లా మాల మహానాడు తరపున సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు.

### ఆర్‌బీకే, హెల్త్ వెల్‌నెస్ సెంటర్ నిర్మాణం పూర్తి


సానిగూడెంలో నిర్మించిన రైతు భరోసా కేంద్రం, వైఎస్సార్ హెల్త్ క్లినిక్

**దెందులూరు:** సానిగూడెంలో రూ. 20 లక్షలతో రైతు భరోసా కేంద్రం, రూ. 20 లక్షలతో వైఎస్సార్ హెల్త్ క్లినిక్ నిర్మాణ పనులు పూర్తయ్యాయని సర్పంచ్ సనిపల్లి రామకృష్ణ (విష్ణు) అన్నారు. ఆదివారం నిర్మాణం పూర్తయిన రైతు భరోసా కేంద్రం, డాక్టర్ వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లను ఆయన పరిశీలించారు. ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి చేతులు మీదుగా ఈ రెండు భవనాలను త్వరలో ప్రారంభించనున్నట్టు తెలిపారు. వైఎస్సార్ సీపీ గ్రామ అధ్యక్షుడు ఫ్రాన్సిస్, వార్డు మెంబర్లు ఉన్నారు.

### అండర్ పాస్ నిర్మాణం పూర్తి


దెందులూరు- అలుగులగూడెం రైల్వే ట్రాక్ దిగువన నిర్మించిన అండర్ పాస్

**దెందులూరు:** దశాబ్దాలుగా ఉన్న మండలాల ప్రజలకు అంతరాయంగా ఉన్న దెందులూరు–అలుగులగూడెం రైల్వే ట్రాక్ రోడ్డు సమస్య తొలగింది. రైల్వే ట్రాక్ దిగువ అండర్ పాస్ నిర్మాణంతో దెందులూరు, పెదవేగి మండలాల ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. ప్రతి 40 నిమిషాలకు గేటు పడటం, ప్రయాణానికి అంతరాయం కలగడం వంటి సమస్యలు ఇక నుంచి ప్రయాణికులకు తొలగుతాయని స్థానిక నాయకులు అన్నారు.

### రక్షణ సైన్యం నూతన కమిటీ నియామకం


రక్షణ కమిటీకి ఎంపికైన సభ్యులు

**ఏలూరు రూరల్ :** ఏలూరు రూరల్ మండలం మల్కాపురంలో రక్షణ సైన్యం చర్చి నూతన కమిటీని నియమించినట్టు ఏలూరు డీసీ జల్లి మోషే చెప్పారు. ఆదివారం స్థానిక చర్చిలో కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. సంఘ పెద్దలుగా గరికపూడి నెహ్రూ, కొత్తూరు గోపీకుమార్, వెంపా నాగరాజు, నల్లమెల్లి ప్రసాద్, మేనేపల్లి సుధాకర్, మాత్రపు చింతయ్యతో పాటు గృహ సమితి సభ్యులుగా గరికపూడి సుప్రియ, నత్తా సోనీ, రుంజల అంజలి, పెనుమాల కసూర్తి, పి అరుణను నియమించామని వివరించారు. అనంతరం కమిటీ సభ్యులను సంఘ సభ్యులకు పరిచయం చేసారు. మేజర్ జల్లి మేరీకుమారి, గేరా జాన్, మేజర్ గేరా రత్నకుమారి పాల్గొన్నారు.

### పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన డీఎస్పీ


కైకరంలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీఎస్పీ శ్రీనివాసులు

**ఉంగుటూరు :** కైకరంలో సమస్యాత్మక పోలింగు కేంద్రాలను ఏలూరు డీఎస్పీ శ్రీనివాసులు ఆదివారం పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్ సదుపాయం, ప్రహరీ తదితర మౌలిక వసతులను ఆయన పరిశీలించారు. ఎస్సై మణికుమార్‌కు ఎన్నికల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కొన్ని సూచనలు చేశారు. రౌడీషీటర్లను ముందుగానే గుర్తించాలని, ఎన్నికలలో గలాటాలు సృష్టించేవారిని, గొడవలు ప్రేరేపించే వారిని ముందుగానే గుర్తించి చర్యలు తీసుకోవాలని డీఎస్పీ శ్రీనివాసులు ఎస్సై మణికుమార్‌కు తెలియజేశారు. గ్రామంలోని అన్ని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు.

# బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి సీఎం జగన్ కృషి


నారాయణపురంలో వైఎస్సార్ ఆసరా సంబరాల సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వాసుబాబు


సీఎం జగన్ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేస్తున్న డ్వాక్రా సంఘాల మహిళలు

- డ్వాక్రా మహిళలకు ఇచ్చిన హామీని విస్మరించిన చంద్రబాబు
- ఆసరా సంబరాల్లో ఎమ్మెల్యే వాసుబాబు

**ఉంగుటూరు:** పేద బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. డ్వాక్రా మహిళలకు హామీలిచ్చి వాటిని విస్మరించిన చంద్రబాబు మాటలు నమ్మే పరిస్థితిలో ప్రజలు లేదని వాసుబాబు అన్నారు. ఆదివారం నారాయణపురం బాపిరాజు స్టేడియంలో నిర్వహించిన కార్యక్రమంలో డ్వాక్రా మహిళలకు వైఎస్సార్ ఆసరా పథకంలో మంజూరైన రూ.4.60 కోట్ల చెక్కులను ఎమ్మెల్యే వాసుబాబు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో వాసుబాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ ఇచ్చిన మాట ప్రకారం వడ్డీని 4 దఫాలుగా చెల్లించి అక్కచెల్లెమ్మలకు అండగా నిలిచారని అన్నారు. వచ్చే ఎన్నికలలో వైఎస్సార్ సీపీకి ఓటు వేసి సీఎం జగన్ రుణం తీర్చుకునే అవకాశం వచ్చిందని అన్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా పనిచేస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి అందరూ అండగా నిలవాలన్నారు. ఈసందర్భంగా సీఎం జగన్ చిత్రపటానికి మహిళలు క్షీరాభిషేకం చేశారు. సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు మరడ మంగరావు, ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి, జెడ్పీటీసీ కొరిపల్లి జయలక్ష్మి, ఏఎంసీ మాజీ చైర్మన్ మరడ రమావతి, వైస్ ఎంపీపీ సింగిరెడ్డి సూర్యనారాయణ, ఎంపీటీసీ ఛాంబర్ అధ్యక్షుడు బండారు నాగరాజు, ఏపీఎం పద్మావతి, డ్వాక్రా సీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, పాల్గొన్నారు. తల్లాపురం, నారాయణపురం, చేబ్రోలు, రాచూరు, సీతారామపురం, చేబ్రోలు గ్రామాల మహిళలు చెక్కులు అందుకున్నారు.

**నేడు సచివాలయ భవనాల ప్రారంభోత్సవం**

కైకరంలో నూతనంగా నిర్మించిన రెండు సచివాలయ భవనాలను ఎమ్మెల్యే వాసుబాబు చేతుల మీదుగా సోమవారం మధ్యాహ్నం 3గంటలకు ప్రారంభించనున్నట్టు వైఎస్సార్ సీపీ మండల పార్టీ అధ్యక్షుడు మరడ మంగరావు తెలిపారు. ఒక్కో సచివాలయ భవనాన్ని రూ.46.60 లక్షల వ్యయంతో నిర్మించారు. గ్రామంలో ఒక్కో భవనం రూ.23.90 లక్షల వ్యయంతో నిర్మించిన రెండు ఆర్‌బీకే భవనాలను జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రారంభిస్తారని మంగరావు తెలిపారు. మండలంలోని వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మంగరావు కోరారు.

### 16న గ్రామీణ భారత్ బంద్

**దెందులూరు:** మద్దతు ధరలపై గ్యారంటీ చట్టం చేయకుండా ప్రధాని మోదీ, బీజేపీ ప్రభుత్వం రైతులను దగా చేసిందని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఏ.శ్రీనివాస్ అన్నారు. ఆదివారం ఉంద్రాజవరంలో రైతు సంఘం నాయకులతో కలిసి ఆయన నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నెల 16న సంయుక్త కిసాన్ మోర్చ పిలుపు మేరకు నిర్వహించనున్న గ్రామీణ భారత్ బంద్‌ను విజయవంతం చేయాలన్నారు. ఈ సందర్భంగా గ్రామాల్లో కరపత్రాలను పంపిణీ చేశారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల మేరకు ఉత్పత్తి ఖర్చులకు 50 శాతం కలిపి మద్దతు ధర నిర్ణయించినప్పుడే అన్నదాతలకు న్యాయం జరుగుతుందన్నారు. మండల అధ్యక్షుడు గండి రాజా, కార్యదర్శి సున్నా వెంకట్రావు, రైతులున్నారు.

### ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి పరామర్శ

**దెందులూరు:** వైఎస్సార్ సీపీ ఐటీ విభాగం జిల్లా అధ్యక్షుడు గూడపాటి పవన్‌కుమార్‌ను ఆదివారం పోతునూరులో ఆయన నివాసంలో ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి పరామర్శించారు. పవన్ కుమార్ అమ్మమ్మ ఇటీవల మరణించారు. తొలుత ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దెందులూరు మండల పార్టీ అధ్యక్షుడు కామిరెడ్డి నాని, నాయకులు చలసాని రామ్మోహనరావు తదితరులున్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


భీమడోలులో కలిసిన 1973-74, 1974-75 టెన్త్ బ్యాచ్ విద్యార్థులు

**భీమడోలు:** భీమడోలు ఉన్నత పాఠశాలలోని 1973–74, 1974–75 టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఆహ్లాదకర వాతావరణంలో జరిగింది. 50 ఏళ్ల కితం పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు కలుసుకుని పాఠశాలలో సందడి చేసారు. తమ కుటుంబ సమేతంగా పాఠశాలకు వచ్చి తమ చిన్ననాటి జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు. రెండు బ్యాచ్‌లకు చెందిన 100 మంది పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని ఉదయం నుంచి సాయంత్రం వరకూ ఉల్లాసంగా గడిపారు. గురువులతో పాటు వారంతా గత తీపి జ్ఞాపకాలను పంచుకుని ఆత్మీయంగా పలకరించుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువు పాలేటి బ్రహ్మారావును వారంతా ఘనంగా సత్కరించి ఆయన ఆశీస్సులందుకున్నారు. గురువులు చూపించిన సన్మార్గంలో నడచి ప్రస్తుతం ప్రతి విద్యార్థి వివిధ వృత్తుల్లో, ప్రభుత్వ ఉద్యోగాల్లో కొనసాగుతూ ఆనంద జీవితాన్ని గడుపుతున్నామని వారు పేర్కొన్నారు. విద్యార్థులు చూపించిన ప్రేమకు ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేశారు. పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థి గుప్త రూ.లక్ష విరాళం ఇన్‌చార్జి హెచ్ఎం అహ్మద్‌కు అందించారు. గుప్తను వారంతా అభినందించారు. అనంతరం వారంతా సహపంక్తి భోజనం చేసారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఈతకోట సుబ్బారావు, వణుకూరి మురళీకృష్ణ, పిల్లి బ్రహ్మారావు, ఎం.ఎఫ్రాయిము, శీమకుర్తి రాము, పంట్ల రాము తదితరులు పాల్గొన్నారు.


భీమడోలు ఉన్నత పాఠశాల అభివృద్ధికి రూ.లక్ష విరాళం అందిస్తున్న పూర్వ విద్యార్థి గుప్త

## వైభవంగా శివాలయం పునఃప్రతిష్ఠ పూజలు

**పెదవేగి :** వేద మంత్రాల నడుమ, భక్తి శ్రద్ధలతో శివాలయం పునర్నిర్మాణ ప్రతిష్ఠాపన మహోత్సవం ఆదివారం వైభవంగా నిర్వహించారు. పెదవేగి మండలం రాట్నాలకుంటలో వేంచేసిన రాటాన్లమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో శివలింగ ప్రతిష్ఠ మహోత్సవంలో జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ, ఎమ్మెల్యేలు కొఠారు అబ్బయ్య చౌదరి, పుప్పాల వాసుబాబు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యేలు అబ్బయ్యచౌదరి, వాసుబాబుకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి, కొఠారు రామచంద్రరావు దంపతుల చేతుల మీదుగా శివాలయం పునర్నిర్మాణ ప్రతిష్ఠాపన మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో కొఠారు సమర్పించిన నంది విగ్రహాన్ని ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ప్రతిష్ఠించారు. అనంతరం భక్తులకు భారీ అన్నసమారాధన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఘంటా ప్రసాదరావు, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, సొసైటీ అధ్యక్షులు, పార్టీ అధ్యక్షులు, ఇతర ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.


శివలింగ ప్రతిష్ఠ పూజల్లో జెడ్పీ చైర్మన్ ఘంటా పద్మశ్రీ, ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి

## సామాజిక న్యాయం సీఎం జగన్‌కే సాధ్యం


పెదపాడు మండలంలోని గుడిపాడులో వైఎస్సార్ ఆసరా సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి, చిత్రంలో జెడ్పీ చైర్‌పర్సన్ పద్మశ్రీ

**పెదపాడు:** సామాజిక న్యాయం సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే సాధ్యమని, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీలకు పెద్దపీట వేసిందని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి స్పష్టం చేశారు. టీడీపీ బీసీలను ఓటు బ్యాంకుగా చూసిందని ఆయన గుర్తు చేశారు. దెందులూరు నియోజకవర్గానికి చెందిన బీసీ మహిళలను జిల్లా పరిషత్ చైర్‌పర్సన్‌గా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం నియమించిందని తెలిపారు. పెదపాడు మండలంలోని గుడిపాడులో ఆదివారం వైఎస్సార్ ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీతో కలిసి ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి మాట్లాడుతూ దెందులూరు నియోజకవర్గంలో 5,438 గ్రూపుల్లోని 53,104 మంది డ్వాక్రా సభ్యులకు రూ.214.86 కోట్లు వడ్డీ మాఫీ నాలుగు విడతల్లో చేశామని చెప్పారు. మండలం పరిధిలో డ్వాక్రా అక్కచెల్లెమ్మలకు రూ.55.86 కోట్ల రుణాలు మాఫీ చేసినట్టు గుర్తు చేసారు. గుడిపాడులోని ఆసరా సంబరాల్లో భాగంగా 1,448 స్వయం సహాయక సంఘాల్లోని 14,260 మంది సభ్యులకు రూ.13.84 లక్షల చెక్కును అందించారు. పొలం కొనుగోలు చేసి మెరక చేసి గ్రామంలోని 55 మంది అర్హులకు ఇళ్ల స్థలాలు కేటాయించామన్నారు. దెందులూరు నియోజకవర్గంలో 13,500 మందికి పైగా లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు అందించామని చెప్పారు. పెదపాడు మండలంలోని డ్వాక్రా అక్క చెల్లెమ్మలకు సున్నా వడ్డీ రూపంలో సుమారు రూ.11కోట్లు అందించిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ, ఎంపీపీ బత్తుల రత్నకుమారి, బీసీ సెల్ అధ్యక్షుడు ఘంటా ప్రసాదరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ముంగర ఉమామహేశ్వరరావు, ఘంటసాల సుబ్బారావు, వడ్డి కార్పొరేషన్ చైర్మన్ ముంగర సంజీవకుమార్, మాజీ ఎంపీటీసీ ముంగర మధుసూదనరావు, వడ్డి కార్పొరేషన్ డైరక్టరు ఘంటసాల ప్రభాకరరావు, పెదపాడు సొసైటీ అధ్యక్షుడు అక్కినేని రాజశేఖర్, ఎంపీటీసీలు మారుమూడి కృపామణి, అక్కినేని గోపి, విజిలెన్స్ మోనటరింగ్ కమిటీ సభ్యుడు కత్తుల రవికుమార్, ఏలూరు ఎంపీపీ పెనుమత్స శ్రీనివాసరాజు, దెందులూరు మండల కన్వీనర్ కామిరెడ్డి నాని, బెజవాడ శేఖర్, ఘంటసాల మోషే, ముదుగురు సూర్యనారాయణ, మంగర రమేష్, బేతాళ శేఖర్, నాయుడుగూడెం సర్పంచ్ సిద్ధాబత్తిన జోజమ్మ, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సచివాలయ వ్యవస్థతో రాష్ట్రంలో సుపరిపాలన

- ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు
- తోకలపల్లి గ్రామ సచివాలయ భవనాల ప్రారంభోత్సవం


తోకలపల్లి గ్రామ సచివాలయ భవనం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు

**నిడమర్రు:** సీఎం జగన్ అమలు చేస్తున్న గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థతో రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందుతుందని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. ఆదివారం రూ.47 లక్షల నిధులతో నిర్మించిన తోకలపల్లి గ్రామ సచివాలయ నూతన భవనాలను ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు ప్రారంభించి మాట్లాడారు. తోకలపల్లి గ్రామ సచివాలయం పరిధిలో తోకలపల్లితోపాటు బైనేపల్లి, ఆముదాలపల్లి గ్రామాల ప్రజలకు ప్రభుత్వ సేవలు అందుతాయన్నారు. ఈ గ్రామ సచివాలయ వ్యవస్థతో ప్రజల వద్దకే ప్రభుత్వ పాలన సాధ్యమైందన్నారు. రాష్ట్రంలో ప్రతి గ్రామంలో సచివాలయాలు, ఆర్బీకేలు, హెల్త్ క్లినిక్‌లు, డిజిటల్ లైబ్రరీలకు శాశ్వత భవన నిర్మాణాలు పెద్ద ఎత్తున ప్రభుత్వ ఆస్తుల రూపంలో సమకూర్చిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. గతంలో పంచాయతీ భవనాలు శిథిలావస్థకు చేరి ఎప్పుడు కూలుతాయో తెలియని పరిస్థితి ఉండేదన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థతో ప్రజల సమీపంలోనే 35 ప్రభుత్వ శాఖలకు చెందిన 536 సేవలు అందుబాటులోకి తీసుకురావడం చరిత్రాత్మకమని అభివర్ణించారు. సచివాలయంలో దరఖాస్తు చేసుకున్న 15 నిమిషాల్లోనే 1బి అడంగల్, ఆధార్, రేషన్ కార్డు ప్రింట్, టైటిల్ డీడ్, రిజిస్టర్ డాక్యుమెంట్లు సర్టిఫికెట్ కాపీలు అందిస్తున్నట్లు తెలిపారు. మహాత్మాగాంధీ కలలు గన్న గ్రామ స్వరాజ్యం సచివాలయ వ్యవస్థతో సాకారమైందన్నారు. జెడ్పీటీసీ కోడే కాశి, ఎంపీపీ ధనుకొండ ఆదిలక్ష్మి, జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు వెజ్జు వెంకటేశ్వరరావు, మండల కన్వీనర్ సంకు సత్యకుమార్, సచివాలయాల మండల కన్వీనర్ నౌడు అచ్యుతరామారావు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు గణసల కృష్ణకుమారి, వంజరపు సత్యనారాయణ, ఓగిరాల ప్రభాకర్, ఎంపీటీసీ మద్రిపూడి రత్నకుమారి, ఆయా గ్రామాల గ్రామ పార్టీ అధ్యక్షుడు బలే నల్లకొండలు, ఓగిరాల దావీదు, ఇసుకుపాటి నాగేంద్ర తదితరులున్నారు.

## సంక్షేమం, అభివృద్ధికి సమాన ప్రాధాన్యత

- ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి
- గుడిపాడులో ప్రజాశీర్వాద యాత్ర


పెదపాడు మండలం గుడిపాడులో ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి, చిత్రంలో జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ

**పెదపాడు:** సంక్షేమం, అభివృద్ధికి సమాన ప్రాధాన్యతనిస్తూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పారదర్శక పాలన అందిస్తున్నారని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. ఆదివారం గుడిపాడులో ఆయన ప్రజా ఆశీర్వాదయాత్రను కొనసాగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనకు వైఎస్సార్ సీపీ పాలనకు వ్యత్యాసాన్ని ప్రజలు గమనించాలని కోరారు. తొలుత ఎడ్లబండిపై గ్రామంలోకి ఆయన రావడంతో స్థానికులు పూలు చల్లి ఘన స్వాగతం పలికారు. అనంతరం అంబేడ్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి, జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ ఎంపీటీసీ ముంగర మధుసూధనరావు, వడ్డి కార్పొరేషన్ డైరక్టరు ఘంటసాల ప్రభాకరరావు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. అబ్బయ్యచౌదరి పాదయాత్ర చేస్తూ అక్కడికి వచ్చిన మహిళల నుంచి చిన్నారులను ఆప్యాయంగా ఎత్తుకుని వారిని ఆశీర్వదించారు. ఎస్సీ ఏరియాలోని స్థానికులు రాముల వారి మందిరం శిథిలావస్థకు చేరిందని, అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరారు. దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అబ్బయ్యచౌదరి రూ.32 లక్షల వ్యయంతో మంచినీటి ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మాణానికి శంకుస్థాపన చేసారు. అనంతరం రూ.10 లక్షల వ్యయంతో నిర్మించిన కమ్యూనిటీ హాలును ప్రారంభించారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద రూ.10 లక్షల వ్యయంతో బోర్‌వెల్ నిర్మాణానికి శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మహిళలకు జగనన్న పెద్దపీట వేసారని గుర్తు చేసారు. ఈ కార్యక్రమంలో ఈకార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ, ఎంపీపీ బత్తుల రత్నకుమారి, బీసీ సెల్ అధ్యక్షుడు ఘంటా ప్రసాదరావు, ముంగర ఉమామహేశ్వరరావు, ఘంటసాల సుబ్బారావు, వడ్డి కార్పొరేషన్ చైర్మన్ ముంగర సంజీవకుమార్ మాజీ ఎంపీటీసీ ముంగర మధుసూదనరావు, వడ్డి కార్పొరేషన్ డైరక్టరు ఘంటసాల ప్రభాకరరావు, పెదపాడు సొసైటీ అధ్యక్షుడు అక్కినేని రాజశేఖర్, ఎంపీటీసీలు మారుమూడి కృపామణి, అక్కినేని గోపి, విజిలెన్స్ మోనటరింగ్ కమిటీ సభ్యుడు కత్తుల రవికుమార్, ఏలూరు ఎంపీపీ పెనుమత్స శ్రీనివాసరాజు, దెందులూరు మండల కన్వీనర్ కామిరెడ్డి నాని, బెజవాడ శేఖర్, ఘంటసాల మోషే, ముదుగురు సూర్యనారాయణ, మంగర రమేష్, బేతాళ శేఖర్, నాయుడుగూడెం సర్పంచ్ సిద్ధాబత్తిన జోజమ్మ, గుడిపాడు గ్రామ వడ్డీ ఆలయ కమిటీ సభ్యులు ఎస్సీ సామాజికవర్గ పెద్దలు, యూత్ అధ్యక్షుడు టైట్లర్ పాల్గొన్నారు.

### రాట్నాలమ్మకు విశేష పూజలు


రాట్నాలమ్మవారికి పూజ చేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ, ఎమ్మెల్యేలు అబ్బయ్యచౌదరి, వాసుబాబు

**పెదవేగి :** రాట్నాలమ్మతల్లి దేవస్థానం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. పెదవేగి మండలం రాట్నాలకుంటలో వేంచేసిన రాట్నాలమ్మ తల్లిని దర్శించుకునేందుకు జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని పూజలు చేశారు. ప్రజాప్రతినిధులు జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ, ఎమ్మెల్యేలు కొఠారు అబ్బయ్యచౌదరి, పుప్పాల వాసుబాబు పూజల్లో పాల్గొని, అమ్మవారికి మొక్కులు చెల్లించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి ఎన్ సతీష్‌కుమార్ భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లను పర్యవేక్షించారు.

### చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**భీమడోలు:** విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఓ వ్యక్తి ఆదివారం ఉదయం మృతి చెందాడు. గుండుగొలనుకి చెందిన కూలీ సలాది కొండయ్య (47) మృతి చెందాడు. భీమడోలు ఎస్సై వై.సుధాకర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గుండుగొలనుకి చెందిన సలాది కొండయ్య కూలీ పనులు చేసుకుంటూ జీవనాన్ని సాగిస్తున్నాడు. మద్యానికి బానిసైన కొండయ్య గత నెల 19న మద్యం కోసం డబ్బులు ఇవ్వాలని భార్యతో గొడవ పడ్డాడు. దీనితో వారిద్దరి మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. దీనితో కొండయ్య ఇంటిలోని కలుపు మందు తాగి అపస్మారక స్థితికి చేరుకున్నాడు. అతడ్ని చికిత్స నిమిత్తం ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్య సహాయం అందించారు. ఆరోగ్య పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం విజయవాడ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ కొండయ్య ఆదివారం మృతి చెందాడు. ఆసుపత్రి వర్గాల సమాచారంతో పాటు మృతుని తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వై.సుధాకర్ తెలిపారు.

### ఫాదర్ గ్జేవియర్ సేవలు స్ఫూర్తిదాయకం

**దెందులూరు:** గ్రామ శివారు ప్రాంతాల్లో నాగులదేవునిపాడు ఆర్‌సీఎం చర్చి ఫాదర్ గ్జేవియర్ చేస్తున్న సేవలు, ప్రణాళిక ఆదర్శనీయమని గాలాయగూడెం సర్పంచ్ చిలకా వెంకట సుబ్బారావు అన్నారు. నాగులదేవునిపాడు ఆర్‌సీఎం చర్చి వృద్ధుల ఆశ్రం, శివారు ప్రాంతాల్లో ఆధ్యాత్మికాభివృద్ధి, విద్య, వైద్య, సేవ రంగాల్లో కృషి చేస్తున్న ఫాదర్ గ్జేవియర్ సేవలు అభినందనీయమన్నారు. వార్డు మెంబర్లు శ్రీధర్, రాజేష్, గ్రామ నాయక్ మల్లిక్ అభినందించారు.